సాక్షి

26-05-2017





# నా తెలంగాణ కోటి రతనాల వీణ..



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఔన్నత్యాన్ని చాటుతూ కళాకారులు ప్రదర్శించిన నృత్యరూపకం ఆహూతులను అలరించింది. దాదాపు గంటపాటు 40 మంది కళాకారులు తమ అద్భుత ప్రదర్శనతో మైమరిపించారు. తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ నందిని సిధారెడ్డి రచించిన ' నా తెలంగాణ కోటి రతనాల వీణ..' నృత్య వైభవాన్ని కళాకారిణులు కళ్లకు కట్టినట్లు చూపించారు. రవీంద్ర భారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో జీవీఆర్ ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఛైర్మన్ గుదిబండి వెంకట్ రెడ్డి, జానపద నృత్యకారిణి సంధ్య, కవి, గాయకుడు దేశపతి శ్రీనివాస్‌లు కళాకారిణులను సత్కరించారు.

– సాక్షి, సిటీబ్యూరో